ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
గురువారం 13 ఫిబ్రవరి 2025



ఉత్సవ మూర్తులకు పూజలు చేస్తున్న చిన జీయర్‌స్వామి

వైభవంగా గరుడసేవ

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ముచ్చింతల్ సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో సమతా కుంభ్ 2025 బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి. నాలుగో రోజు బుధవారం ప్రముఖ అధ్యాత్మిక గురువు త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్‌స్వామి ఆధ్వర్యంలో 19 మంది ఉత్సవమూర్తుల గరుడ సేవను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాత్రి 9 గంటలకు నిత్య పూర్ణాహుతి మంగళశాసనములు, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించారు. ఈ పూజల్లో అహోబిల జీయర్‌స్వామి, దేవానాద జీయర్‌స్వామి, మైహోంగ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వర్‌రావు, జగపతి రావు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. రమణీయం



పుస్తెలను భక్తులకు చూపుతున్న పండితులు విక్రమ్

కేశంపేట, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పోమాల్‌పల్లి, కొండారెడ్డి పల్లి గుట్టపై వెలిసిన లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం రమణీయంగా సాగింది. ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల గుండా మేళతాళాల మధ్య గట్టుపైకి తీసుకు వచ్చారు. పండితులు ప్రమోద్, విక్రమ్ మంత్రోచ్చరణల మధ్య కల్యాణ తంతు జరి పించారు. భారీగా తరలివచ్చిన భక్తులకు కల్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సభ్యులు కళమ్మ, అశోక్ రెడ్డి, గోవర్థన్ రెడ్డి, బండ మల్లేశ్, చంద్రయ్య, ప్యాక్ డైరెక్టర్ రవీందర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుట్ల వేణుగోపాలస్వామి ఆలయంలో..

మంచాల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆరుట్లలో వేణుగోపాల స్వామి కల్యాణమహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. మండపంలో మంగళవారం రాత్రి నిర్వహించిన స్వామివార్ల కల్యాణ తంతు రమణీయంగా సాగింది. గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆరుట్లలో వేణుగోపాల స్వామి కల్యాణం



సమావేశంలో డీఆర్‌డీవో శ్రీలత

ఉపాధి పనుల్లో అక్రమాలకు తావివ్వొద్దు

» డీఆర్‌డీవో శ్రీలత

ఆమనగల్లు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు తావివ్వొద్దని డీఆర్‌డీవో శ్రీలత అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ నిర్వహించారు. ఏపీవో మాదవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సభకు డీఆర్‌డీవో, ఇబ్రాహీంపట్నం ఏపీడీ నరేందర్, డీఈవో కొండయ్య, క్వాలిటీ కంట్రోల్ అధికారి సునిత హాజరయ్యారు. ఆమనగల్లు మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల్లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన 295 పనులకు సంబంధించి పంచాయతీల వారీగా నిర్వహించిన సామాజిక తనిఖీ నివేదికలను సభలో చదివి వినిపించారు. రూ.1,88,54,413 ఖర్చు చేసినట్లు తెలిపారు. పలు గ్రామాల్లో మస్టర్ల కొట్టివేతలు, కూలీల హాజరు దిద్దుబాటు చేసినట్లు నివేదికలలో వివరించారు. అనంతరం డీఆర్‌డీవో మాట్లాడుతూ ఈజీఎస్ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని కోరారు. వేసవి నేపథ్యంలో పని ప్రదేశాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని, ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాధురి, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



నందిగామలో ధర్నాకు మద్దతు తెలుపుతున్న సీపీఐ నాయకులు

పదో రోజుకు భూదాన్ బాధితుల ధర్నా

నందిగామ, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన భూదాన్ బాధిత రైతుల ధర్నా బుధవారానికి పదో రోజుకు చేరుకుంది. ఈ ధర్నాకు సీపీఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూదాన్ బాధిత రైతుల న్యాయమైన కోరికను అధికారులు నెరవేర్చాలన్నారు. కొందరు బడాబాబులు పేదల భూములు లాక్కొని అందలమెక్కారని, పేదల పక్షాన ఉన్నట్లు నటిస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం పేదల భూములు లాక్కొంటున్నారని ఆరోపించారు. బాధితులకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటూ ముందుండి పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పాల్మాకుల జంగయ్య, గడ్డం జంగయ్య, రైతులు అల్వాల వెంకటయ్య, కావలి శ్రీనివాస్, తుప్పుడు పోచమ్మ, జంగయ్య, పోచయ్య ఉన్నారు.



యాచారం మండలం చింతుల్లలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

యాసంగిపై నీలినీడలు

రైతాంగానికి క'న్నీటి' కష్టాలు

యాసంగి సాగుపై అన్నదాతల ఆశలు అడియాసలవుతున్నాయి. ఈ సీజన్‌లో అదును దాటుతున్నా ఉమ్మడి జిల్లాలో కనీసం సగం విస్తీర్ణంలో కూడా సాగు కాకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. భారీగా లోటు వర్షపాతం నమోదు కావడంతో పాటు భూగర్భజలాలు గణనీయంగా పడిపోతుండడం రైతాంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. సీజన్ దాదాపు చివరి దశకు చేరినప్పటికీ రంగారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 36 శాతమే సాగు చేయడం గమనార్హం. అలాగే వికారాబాద్ జిల్లాలో 64 శాతం సాగు చేశారు. ప్రధాన పంటైన వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. రాష్ట్రంలో అతి తక్కువ పంటలు సాగు రంగారెడ్డి జిల్లాలోనే జరగడం ఇక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. మిగతా జిల్లాల్లో సగటు 80 శాతానికిపైగానే సాగు చేశారు.

అడుగంటిన భూగర్భజలాలు
40శాతం లోటు వర్షపాతం నమోదు
సగటు సాగులో సగమూ గగనమే
వరి సాగు అంతంత మాత్రమే
రంగారెడ్డి జిల్లాలో సాగు 36 శాతమే
రాష్ట్రంలోనే ఇది అత్యల్పం

జిల్లాల వారీగా యాసంగి సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)

జిల్లా	సగటు	ప్రస్తుతం	సాగుశాతం
రంగారెడ్డి	1,02,063	36,995	36
వికారాబాద్	1,53,000	96,541	64
మేడ్చల్	13,849	11,235	81

వరి సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)

జిల్లా	సగటు	ప్రస్తుతం	సాగుశాతం
రంగారెడ్డి	71,775	25,187	35.1
వికారాబాద్	91,628	54,005	58.9
మేడ్చల్	11,241	10,134	90.1

పరిగి/వికారాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రంగారెడ్డి జిల్లాతో పోలిస్తే వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో సాగు పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది. ఇదిలా ఉంటే యాసంగిలో బోర్లు ఉన్న రైతులు కొన్ని పంటలు వేస్తున్నారు. దీంతో సాగు మరో 10 నుంచి 20 శాతం మాత్రమే పెరిగే అవకాశాలున్నాయి. వాస్తవానికి ఈ సీజన్‌లో వరి సాధారణంగా కంటే ఎక్కువగా సాగు అవుతుందని అధికారులు అంచనా వేశారు. సాధారణంగా జనవరి చివరి నాటికి వరి నాట్లు పూర్తి కావాల్సి ఉంది. వివిధ కారణాలతో కొన్ని చోట్ల వారం, పది రోజులు అటూ ఇటుగా వరినాట్లు వేస్తారు. కానీ ఫిబ్రవరి రెండో వారమైనప్పటికీ పూర్తి స్థాయిలో నాట్లు పూర్తి కాని పరిస్థితి. వాతావరణ పరిస్థితులతో పాటు, కొత్త రుణాలు అందక, రైతుభరోసా(పెట్టుబడి సాయం) సకాలంలో అందక ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడు రుణమాఫీ సకాలంలో అమలు చేయకపోవడంతో పాటు సీజన్ ముగుస్తున్నా నేటికీ కొత్త రుణాలు రాక క్షేత్రస్థాయిలో రైతులు అవస్థలు పడుతున్నారు. ఏదో విధంగా నారుమళ్లు పోసినా కొందరు రైతులను

మిగతా 7వ పేజీలో...

ఆలస్యంగానే వరి నాట్లు



ఈ సారి యాసంగిలో వరినాట్లు వేయడంలో చాలా ఆసల్యం జరిగింది. ఈ సమయానికి కలుపు తీత పనులు చేయాల్సి ఉంటుంది. కానీ ఇంకా నాట్లు వేస్తూనే ఉన్నారు. అదును ప్రకారం సంక్రాంతి నాటికి నాట్లు పూర్తి చేయాలి. పరిస్థితుల కారణంగా ఆలస్యమైంది. జిల్లాలో 91,628 ఎకరాల్లో వరిసాగు చేయాల్సి ఉంది. కాగా, ఇప్పటి వరకు 54 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. ఇంకా పది రోజుల వరకు లక్ష్యం సాధించే అవకాశం ఉంది.

-మోహన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి, వికారాబాద్

ప్రతి ఊరికీ ఆర్టీసీ బస్సు

చేవెళ్లకు ఆర్టీసీ డిపో మంజూరు చేయిస్తా

» ఎమ్మెల్యే యాదయ్య » ఆర్టీసీ బస్‌స్టాండ్ ప్రారంభం

చేవెళ్ల, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): చేవెళ్లలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్‌స్టాండ్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. హెచ్‌ఎండీఏ నిధులు రూ.6 కోట్లతో నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో 13 ఏళ్ల క్రితం బస్ డిపో ఏర్పాటుకు ఐదెకరాలు కేటాయించారని, ఈ విషయమై త్వరలోనే సీఎంను కలుస్తానన్నారు. చేవెళ్ల, శంకర్‌పల్లి మండల కేంద్రాల వరకు ఆర్టీసీ సిటీ సబర్బన్ బస్ పాస్ సేవలను విస్తరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని గ్రామాలకు బస్సులు వెళ్లేలా చొరవ తీసుకోవాలన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి రూ.4,700 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. అంతకు ముందు ఆర్టీసీ రంగారెడ్డి జిల్లా ఆర్‌ఎం శ్రీలత, ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ మాట్లాడుతూ.. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ నేడు మహాలక్ష్మితో లాభాల్లోకి వచ్చిందన్నారు. మున్ముందు ఈవీ బస్సులు చేవెళ్ల వరకు వస్తాయని తెలిపారు. చేవెళ్ల బస్‌స్టాండ్‌కు రోజూ ఆయా డిపోల నుంచి 130 బస్సులు, 470 ట్రిప్పులు నడుస్తున్నాయని తెలిపారు. 2.5 ఎకరాల్లో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పెంటయ్యగౌడ్, సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాములు, డైరెక్టర్లు పాండు, లక్ష్మారెడ్డి, జనార్దన్, నరేందర్, సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, యాదగిరి, రాములు, రవీందర్, ప్రభాకర్, వికారాబాద్ డిపో మేనేజర్ అరుణ హెచ్‌ఎండీఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పారావు, ఆయా డిపోల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బస్‌స్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ప్రారంభోత్సవానికి పలువురు దూరం

చేవెళ్ల బస్‌స్టాండ్ ప్రారంభోత్సవానికి పలువురు కాంగ్రెస్ నాయకులు దూరంగా ఉన్నారు. ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పెద్దల నుంచి కనీస సమాచారం ఇవ్వలేదని చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్‌తోపాటు పలువురు నాయకులు హాజరు కాలేదు. పార్టీలో జరుగుతున్న అంతర్గత విభేదాలు, సమాచార లోపం పలు అంశాలను సీఎం రేవంత్‌రెడ్డికి నాయకులు వివరించారని సమాచారం. అధికారిక కార్యక్రమాలపై తమకు సమాచారం ఇవ్వకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇదేం పద్ధతి అంటూ ఎమ్మెల్యే యాదయ్యపై పలువురు నాయకులు చర్చించుకోవడం వినిపించింది.



కల్వకుర్తి అభివృద్ధికి సహకారం అందిస్తా..

ఆమనగల్లు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వపరంగా తనవంతు తోడ్పాటునందిస్తానని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వీడియో సందేశంలో పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి కల్వకుర్తి పర్యటకు రాలేకపోయానని చెప్పారు. మాడ్గుల మండలం కొల్కుల పల్లి, అందుగుల, ఇర్విన్ గ్రామాల్లో బుధవారం రూ.8.60 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి సీతక్కతో ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అయితే ఆయా కార్యక్రమాలకు మంత్రి హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఈ మేరకు మంత్రి వీడియో సందేశాన్ని పంపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో స్థానిక ఎన్నికలపై సమీక్ష సమావేశం ఉన్నందున మాడ్గుల మండల పర్యటనకు రాలేకపోయానని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలంతా గుర్తించాలన్నారు. కల్వకుర్తి ప్రాంతానికి తన శాఖాపరంగా అభివృద్ధి పనులకు సహకారం అందిస్తానని మంత్రి సీతక్క తెలిపారు.

'ఆయుష్మాన్' సేవలను విస్తృతం చేయాలి

» జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

కొత్తూర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ భారత్ సేవలను విస్తృతం చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల పరిధిలోని శేరిగూడబద్రాయపల్లి గ్రామ సబ్‌సెంటర్‌ను బుధవారం తనిఖీ చేశారు. ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారి డాక్టర్ రామ్‌నాయక్, ఏఎన్ఎం దుర్గా, సుజాతతో మాట్లాడి ఆయుష్మాన్ భారత్ సేవలపై ఆరా తీశారు. సబ్‌సెంటర్‌లో అందిస్తున్న సేవలను రాష్ట్ర, జిల్లా ఎన్క్వాస్ టీం సభ్యులు సైతం పరిశీలించారు. సబ్‌సెంటర్‌లో అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ నాణ్యతాప్రమాణాల సంస్థ డాక్టర్ షకీలాతో నిర్వహించిన వర్చువల్ సమీక్షలో జిల్లా వైద్యాధికారి పాల్గొన్నారు. ఎస్‌బీపల్లి సబ్‌సెంటర్‌ను ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్ర జాతీయ ప్రమాణాల సంస్థ గుర్తించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కొత్తూర్ పీహెచ్‌సీ డాక్టర్ హరికిషన్, సరిత, ఎన్క్వాస్ టీం కన్సల్టెంట్లు వినయ్, రాము, జిల్లా డీఈపీఎమ్‌వో అక్రమ్, షాద్‌నగర్ డివిజనల్ హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, సీహెచ్‌వో నాగేష్, హెల్త్ సూపర్‌వైజర్ అనసూయ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, నీరజ, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.



వర్చువల్ మీటింగ్‌లో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

జీఎంఆర్‌తో లీబ్‌హెర్ ఎంవోయూ

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జీఎంఆర్ ఏరోటెక్నిక్ - లీబ్‌హెర్ ఏరోస్పేస్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు జీఎంఆర్ అధికారులు బుధవారం పేర్కొన్నారు. హీట్ ఎక్స్ఛేంజర్ మరమ్మతుల కోసం ఈ ఒప్పందం జరిగిందని తెలిపారు. దేశంలో ప్రముఖ ఎంఆర్‌ఓ ప్రొవైడర్ లీబ్‌హెర్ ఏరోస్పేస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. విమానయాన రంగంలో మరమ్మతుల సామర్థ్యాలను మెరుగుపర్చే దిశగా మరో అడుగు ముందుకేశామని, జీఎంఆర్ టెక్నిక్ లీబ్‌హెర్ ఎక్స్ఛేంజర్ల కోసం అధునాతన మరమ్మతు సేవలను అందించనున్నట్లు వివరించారు. భారత ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఈ భాగస్వామ్యం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జీఎంఆర్ ఏరో టెక్నిక్ అధ్యక్షుడు అశోక్ గోపీనాథ్, లీబ్‌హెర్ సింగపూర్ జనరల్ మేనేజర్ ఎక్కెహార్డ్ ఫ్రాచ్ పాల్గొన్నారు. ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులను తయారు చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.



ఒప్పందపత్రాలతో రెండు సంస్థల ప్రతినిధులు

మండల కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి


వినతి పత్రం ఇస్తున్న నాయకులు

తలకొండపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): గట్టిప్పలపల్లిని మండల కేంద్రం చేయాలని గ్రామ, జేఏసీ నాయకులు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణరెడ్డిలను కోరారు. బుధవారం వారికి మాజీ వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మవెంకటయ్య, జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, ఇతర నాయకులు వినతిపత్రం ఇచ్చారు. గట్టిప్పలపల్లిని మండలం చేయాలని ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. సమీప గ్రామాల రైతులకు, విద్యార్థులకు సౌలభ్యంగా ఉంటుందని వివరించారు. నేతలు స్పందిస్తూ.. ప్రజల ఆకాంక్షను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతామన్నారు. డేవిడ్, ఆంజనేయులు, శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం


అంబులెన్స్‌లో తల్లీశిశువు, వైద్య సిబ్బంది

బషీరాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): పురిటి నొప్పులొచ్చిన గర్భిణిని 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. ఈ ఘటన నవాల్గ గేటు సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. ఎక్మాయికి చెందిన చంద్రకళకు పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు ఫోన్‌చేశారు. అంబులెన్స్‌లో ఆమెను తాండూరులోని మాతాశిశు, ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా నొప్పులు అధికమయ్యాయి. నవాల్గ గేటు వద్ద ఈఎంటీ హరీష్, పైలట్ దస్తప్ప నార్మల్ డెలివరీ చేశారు. అనంతరం తల్లీశిశువులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పోలీస్ బదిలీల్లో చేతివాటం

» మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ఆరోపణ



వికారాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): అడ్డగోలు దోపిడీపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పోలీసుల పోస్టింగ్‌లకు డిమాండ్‌ను బట్టి రేట్‌ను ఫిక్స్ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆరోపించారు. పోలీసు బదిలీలను తమ అవసరాలకు అనుకూలంగా మార్చుకుంటూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో పోలీసు ట్రాన్స్‌ఫర్ల కోసం ఎవరి వద్దా డబ్బులు తీసుకోలేదన్నారు. వారి డ్యూటీని వారు సజావుగా చేసుకునేలా సహకరించాలని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో తీరు మారిందన్నారు. అనుకున్న చోటికి బదిలీ కావాలంటే డబ్బులు చెల్లించాల్సిందేనని, ఆ భారాన్ని పోలీసులు ప్రజలపై మోపుతున్నారని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు ఇలాంటి వాటికి స్వస్తి పలకాలని ఆనంద్ డిమాండ్ చేశారు.

18న బీఆర్ఎస్ రైతు మహాధర్నా


ధర్నా చేసే స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఆమనగల్లు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లులో ఈ నెల 18న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు మహాధర్నా చేపడుతామని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, మిషన్ భగీరథ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ వైస్‌చైర్మన్ వెంకటేశ్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగడతామన్నారు. బుధవారం బీఆర్ఎస్ అమనగల్ మున్సిపల్ అధ్యక్షుడు పత్యనాయక్ అధ్యక్షతన ధర్నా ఏర్పాట్లపై నాయకులు చర్చించారు. మహాధర్నాకు నియోజకవర్గంలోని ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీల నుంచి 15వేల మందిని సమీకరిస్తామన్నారు. ఆమనగల్లు సమీప మాడ్గుల రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. కేటీఆర్ హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, రైతులు తరలిరావాలని కోరారు. రైతు మహాదీక్షకు కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అనురాధపత్యనాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వెంకటేశ్, నిర్మలశ్రీశైలంగౌడ్, పి.అర్జున్‌రావు, సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, పత్యనాయక్, ఖలీల్, రమేశ్‌నాయక్, జగన్, శ్రీనునాయక్, రమేశ్, గణేశ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో నినదిస్తున్న భూ నిర్వాసితులు

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

షాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించే వరకు పోరాటం చేస్తామని భూనిర్వాసితుల సంఘం మండల అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో చందన్‌వెల్లి, హైతాబాద్, సీతారాంపూర్, రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన నిర్వాసితులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూములు లాక్కొని న్యాయమైన పరిహారం ఇవ్వలేదన్నారు. నిర్వాసితులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి పాలనలోకొచ్చి 14నెలలవుతున్నా పరిహారం చెల్లించలేదన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, లేదంటే నిర్వాసితులంతా సెక్రటరియేట్, అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సుభద్రారెడ్డి, నాయకులు రెడ్డయ్య, నర్సింహులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



పరిగిలో 3.25కిలోల గంజాయి పట్టివేత

» ఇద్దరి అరెస్టు.. బైక్ స్వాధీనం

పరిగి, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 3.25కిలోల గంజాయి, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన బుధవారం రాత్రి వికారాబాద్ జిల్లా పరిగి శివారులో జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కర్నాటక రాష్ట్రం సేడం తాలుకా పరిధిలోని నాడెపల్లితండాకు చెందిన శ్రీనివాస్ చవాన్ తన పొలంలో గంజాయి సాగు చేస్తున్నాడు. ఇలా పండించిన గంజాయిని నగరానికి తరలించి విక్రయిస్తుంటాడు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అందిన రహస్య సమాచారం మేరకు ఏఈఎస్ జీవన్‌కిరణ్ ఆధ్వర్యంలో పట్టణ శివారులో రూట్‌వాచ్ చేస్తుండగా అనుమానాస్పద బైక్‌ను నిలిపి తనిఖీ చేశారు. శ్రీనివాస్ చవాన్, ముధోల్‌కు చెందిన అనిల్ ఇద్దరూ కలిసి అక్రమంగా ఏండు గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. వారి నుంచి గంజాయితోపాటు, బైక్‌ను, ఆ ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు జీవన్‌కిరణ్ తెలిపారు. కర్ణాటకలోని నాడెపల్లితండాలోని శ్రీనివాస్‌చవాన్ కొంతకాలంగా గంజాయిని పండించి నగరానికి తరలించి అమ్ముతుంటారని తమ విచారణలో తేలిందని తెలిపారు.

కమనీయం.. రమణీయం

కల్యాణోత్సవం


చీకటి వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని జరిపిస్తున్న పండితులు

పులిమామిడిలోని చీకటి వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ భాస్కరశర్మ ఆధ్వర్యంలో పూజలు చేస్తున్నారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. పులిమామిడి, జైత్వారం, బాచుపల్లి, ధన్నారం, పెద్దమ్మ తండా, దావుత్‌గూడ తండాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభివాణిదేవి, ఎంపీడీవో సరిత, పంచాయతీ కార్యదర్శి రాజుగౌడ్, నాయకులు సంధ్యాధామోదర్‌గౌడ్, బి.పాండురంగారెడ్డి, పి.రవీందర్, దామోదర్‌గౌడ్, పి.వెంకటేష్, మహేందర్‌రెడ్డి, మహేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి)



మరకత శివాలయంలో సామూహిక వ్రతాలు

మరకత శివాలయంలో సామూహిక సత్యన్నారాయణస్వామి వ్రతాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చందిప్పశివాలయంలో మాఘపౌర్ణమి వ్రతాలను ఆచరించారు. 40 మంది దంపతులు వ్రతాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదానాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, సదానందం, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి)

యాసంగిపై నీలినీడలు

వర్షపాతం వివరాలు(మి.మీలలో)

జిల్లా	సాధారణం	ఇప్పటి వరకు	తగ్గుదల శాతం
రంగారెడ్డి	128.2	77.5	40
మేడ్చల్	129.6	80.3	10
వికారాబాద్	104.9	94.3	38



(ఐదో పేజీ తరువాయి)

వాతావరణ పరిస్థితులు పూర్తిగా దెబ్బతీశాయి. అతిచలి కారణంగా నారు ఎదగలేదు. పోషకాలు అందక చాలా చోట్ల నారు చనిపోయింది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో 100శాతం రబీ పంటలు సాగు పూర్తయ్యాయి.

కనీస స్థాయిలో వర్షాలు కరువు

యాసంగి సీజన్‌లో మూడు జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో సాగుకు కీలకమైన నవంబర్, డిసెంబర్ నెలల్లో వర్షాలు పడలేదు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సీజన్‌లో కనీస స్థాయిలో కూడా వర్షాలు లేకపోవడంతోనే రైతులు గట్టెక్కే పరిస్థితి కనిపించడం లేదు. రబీలో రంగారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు సగటు 128.2 మి.మీ వర్షపాతం కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు 77.5మి.మీ మాత్రమే కురిసింది. అంటే 40శాతం లోటు వర్షపాతం నమోదైంది. అలాగే మేడ్చల్ జిల్లాలో 38 శాతం, వికారాబాద్ 10 శాతం తక్కువ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

భూగర్భజలాలు అంతంతమాత్రమే

పలు ప్రాంతాల్లో భూగర్భజలాలు శరవేగంగా తగ్గిపోతుండడంతో యాసంగి సాగు ఇక పెద్దగా పెరిగే అవకాశాలు కనిపించడం లేదు. వేసవికి ముందే భూగర్భజలాలు అడుగంటడంతో పంటలపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతేడాది ఫిబ్రవరితో పోలిస్తే ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి వికారాబాద్ జిల్లాలో 1.64 మీటర్లు తగ్గిపోయాయి. భూగర్భజలాలు 1.05 మీటర్ల లోతుకు పడిపోయాయి. మేడ్చల్ జిల్లాలో 0.86 మీటర్లు తగ్గాయి. వికారాబాద్‌లో యాసంగి సీజన్‌లో కొంత వర్షాలు కురిసినప్పటికీ శరవేగంగా భూగర్భజలాలు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. వాస్తవానికి ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది వానాకాలం సగటుకు మించి వర్షపాతం నమోదైంది. ఉమ్మడి జిల్లాలో సగటు కంటే దాదాపు 35శాతానికిపైగా అధిక వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా ఉమ్మడి జిల్లాలో భూగర్భజలాలు గణనీయంగానే పెరిగాయి. అయితే యాసంగి సీజన్‌లో వర్షాలు పడలేదు. దీంతో విచ్చలవిడిగా నీటి వాడకం పెరిగి భూగర్భజలాలు శరవేగంగా పడిపోతున్నాయి.

భూగర్భజలాలు ఇలా.. (మీటర్లలో)

జిల్లా	2024 ఫిబ్రవరి1	2025 ఫిబ్రవరి1	వ్యత్యాసం
రంగారెడ్డి	9.08	10.13	1.05
మేడ్చల్	10.35	11.21	0.86
వికారాబాద్	10.65	112.29	1.64

రంగరాజన్‌పై దాడి కేసులో మరో ఐదుగురి రిమాండ్


మొయినాబాద్ రూరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధానార్చకుడు సీఎస్.రంగరాజన్‌పై దాడికి సంబంధించిన కేసులో మరో ఐదుగురిని రిమాండ్‌కు తరలిస్తామని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ బుధవారం పేర్కొన్నారు. బడావతు శ్రీనివాస్(35), దేవిరెడ్డి వీరాబాబు(43), రేగన మూర్తి(46), జనపల గోవిందారావు(46), లక్కోజి వెంకటరమణ(51)లను రిమాండ్‌కు పంపుతామని తెలిపారు. ప్రస్తుతం వీంతా ఏపీలో ఉన్నారని, అక్కడి నుంచి మొయినాబాద్ తరలిస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడికొచ్చిన తరువాత కోర్టు సూచన మేరకు రిమాండ్‌కు తరలిస్తామని, కేసు దర్యాప్తులో ఉందని తెలిపారు.

పోలీసుల అదుపులో ఇద్దరు?

భద్రాచలం: చిలుకూరు ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి ఘటనలో బుధవారం సైబరాబాద్ పోలీసులు భద్రాచలంలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఈ సంఘటనలో మొత్తం 15 మంది పాల్గొన్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. వారి కోసం అన్వేషిస్తూ వచ్చి ఏపీలోని అల్లూరి జిల్లా వరరామచంద్రాపురం మండలానికి చెందిన ఇద్దరిని భద్రాచలంలో అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే వీరి వివరాలను పోలీసులు బహిర్గతం చేయలేదు.

వీరమోనికుంట ఆక్రమణలపై ఉద్యమాలే!

» టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు


మాట్లాడుతున్న నర్సింహులు

షాద్‌నగర్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణ శివారు వీరమోనికుంటలో వెలసిన అక్రమ నిర్మాణాలు తొలగించకుంటే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. బుధవారం షాద్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. వీరమోనికుంట ఆక్రమణ, కట్టడాలకు సంబంధించి పలుమార్లు నీటి పారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఏఈని సంప్రదిస్తే డీఈని.. డీఈని సంప్రదిస్తే సీఈని కలవాలని కాలయాపన చేస్తున్నారన్నారు. లింగారెడ్డిగూడ సర్వే నంబర్ 26, 27, 28, 29, 30లలో కొన్నేళ్ల కిందటి వరకు రైతులు సేద్యం చేసేవారన్నారు. వీరమోనికుంట అలుగు పొలాల్లోకి రాకుండా పాత హైవే(ఎన్‌హెచ్7)పై కట్టిన బ్రిడ్జి కిందినుంచి గుండ్లకుంట, జగ్గంబావి మీదుగా నీటిని పొలాలకు మళ్లించేవారని చెప్పారు. అయితే ఇటీవల వీరమోనికుంటను శిఖంలోని భూమిని ఓ వ్యక్తి కొని వీరమోనికుంట వరద తన భూమిలోకి రాకుండా కాలువ చుట్టూ ప్రహరీ కట్టించాడన్నారు. దీంతో వర్షపు నీరు పొలాల్లో ప్రవహించి ఇసుక మేటలు వేస్తున్నాయని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు సర్వే చేసి ప్రహరీ అక్రమమని తేల్చారన్నారు. అయితే ఇప్పటి అక్రమ నిర్మాణాన్ని మాత్రం తొలగించలేదన్నారు. వారంలోగా ప్రహరీని తొలగించకుంటే టీడీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని బక్కని అధికారులను హెచ్చరించారు.

జేఈఈలో పరిగి విద్యార్థికి 99.996 స్కోర్


ప్రణవ్‌తేజ్

పరిగి, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి జేఈఈ(జాయింట్ ఇంజినీరింగ్ ఎంట్రెన్స్) మెయిన్స్‌లో పరిగికి చెందిన విద్యార్థి ఉత్తమ స్కోర్ సాధించాడు. పరిగి టీచర్స్ కాలనీకి చెందిన కనకం గౌరిశంకర్-జయలక్ష్మి దంపతులిద్దరూ టీచర్లు. వీరి కుమారుడు ప్రణవ్‌తేజ్ జేఈఈలో మెయిన్స్‌లో 99.996స్కోర్ సాధించాడు. అయితే నిర్వాహకులు ర్యాంక్‌లను తర్వాత ప్రకటిస్తారని, జాతీయ స్థాయిలో 20లోపు ర్యాంకొచ్చే అవకాశ ఉందన్నారు. ప్రణవ్ తేజ్ టెన్త్, ఇంటర్‌లు మాదాపూర్‌లో ప్రైవేట్ కాలేజీలో చదివాడు.

యంనంపేట్ విద్యార్థికి 98.4శాతం స్కోర్


నందీశ్వర్‌రెడ్డి

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ పరిధి యమ్నంపేట్‌లోని రాక్‌వుడ్స్ జూనియర్ కాలేజీలో 12వ తరగతి విద్యార్థి గుజ్జుల నందీశ్వర్‌రెడ్డి జేఈఈ మెయిన్స్ సెషన్ 1లో 98.4శాతం స్కోర్ సాధించాడు. విద్యార్థి టాప్ స్కోర్ సాధించడంతో బుధవారం కాలేజీ యాజమాన్యం సత్కరించింది. జ్ఞాపికను బహూకరించారు.


సీజ్ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

21 రెడీమిక్స్ ప్లాంట్ల సీజ్

శంషాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధి కొత్వాల్‌గూడ పరిసరాల్లో అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న రెడీమిక్స్ ప్లాంట్లను బుధవారం మండల రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. కొత్వాల్‌గూడ, ఔటర్ రింగ్ రోడ్డు, సర్వీసు రోడ్డు ప్రాంతాల్లో అనుమతుల లేకుండా 21సిమెంట్ మిక్సింగ్ ప్లాంట్లను నిర్వహిస్తున్నారు. ఈ ప్లాంట్ల నుంచి వస్తున్న దుమ్ము, ధూళితో పరిసర నివాసాలు, పొలాలు, రోడ్లు పాడవుతున్నాయి. దుమ్ముతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కాలుష్యానికి కారకమవుతున్న ఈ ప్లాంట్లన్నీ తొలగించాలని సమీప గ్రామాల ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు విన్నవించారు. దీంతో స్పందించిన రెవెన్యూ అధికారులు అనుమతుల్లేని 21 రెడీమిక్స్ ప్లాంట్లను సీజ్ చేశారు.



ఆక్రమణల కూల్చివేత

మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి గౌడవెల్లిలో ప్రభుత్వ జాగాలో ఇండ్లు కట్టారని స్థానికుల ఫిర్యాదు చేయడంతో బుధవారం రెవెన్యూ అధికారులు స్పందించి నిర్మాణాలను కూలగొట్టారు. గౌడవెల్లిలో ఇళ్లు లేని పేదలకు సర్వే నంబర్ 341లోని సర్కారీ జాగాలో గతంలో పట్టాలిచ్చారు. పట్టాలు పొందిన వారు, మరి కొందరు కొన్ని రోజుల క్రితం రాత్రికి రాత్రే ఇళ్లు నిర్మించుకున్నారని స్థానికులు తహసీల్దార్ శైలజకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారి సిబ్బందిని పంపి అక్రమంగా కట్టిన రెండిళ్లను తొలగించారు. ఇదిలా ఉంటే ఇదే స్థలంలో ఇళ్లు పేదలు కొందరు తాత్కాలిక నివాసాలు ఏర్పర్చుకున్నారని చెప్పారు. పట్టాలు పొందిన వారి వివరాలు సేకరించి, సర్వే చేసి ఆక్రమణలను తొలగిస్తామని, అర్హులకే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తహసీల్దార్ స్పష్టం చేశారు.

తీన్మార్ మల్లన్నపై పీఎస్‌లో ఫిర్యాదు


సీఐకి ఫిర్యాదు చేస్తున్న మదన్మోహన్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): కులాల మధ్య చిచ్చుపెడుతూ రెడ్లను దూషిస్తున్న ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చట్టపర చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ రెడ్డి సంక్షేమ సమితి డిమాండ్ చేసింది. రెడ్డి సంక్షేమ సమితి అధ్యక్షుడు కొప్పుల మదన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సీఐ విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ చేయాల్సిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ కులాల మధ్య చిచ్చుపెడుతున్నాడన్నారు. స్వప్రయోజనం కోసం కొందర్ని రెచ్చగొడుతూ, రెడ్డి కులస్తులను కించపరుస్తూ మాట్లాడుతున్న చింతపండు.. ఎమ్మెల్సీ పదవికి అనర్హుడన్నారు. అతడిపై సీఎం రేవంత్‌రెడ్డి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో రెడ్డి సేవా సమితి నాయకులు జి.రవీందర్‌రెడ్డి, ఎం.నర్సింహారెడ్డి, ఎడ్మ రఘుమారెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, హరీశ్వర్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, రఘుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

కేసీఆర్ దేవుడు ..

» ఏమియ్యకున్నా నీళ్లిచ్చి బతికించాడన్న మహిళ

» సోషల్ మీడియాలో వైరల్



బొంరాస్‌పేట్, ఫిబ్రవరి12(ఆంధ్రజ్యోతి):"కేసీఆర్ దేవుడు. పేదలకు ఆయన ఏం ఇవ్వకున్నా నీళ్లిచ్చి బతికిచ్చిండు." అని అన్న ఓ మహిళ వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. గత ఆదివారం కేటీఆర్ కొడంగల్ పర్యటన సందర్భంగా తుంకిమెట్లలో బీఆర్ఎస్ జెండావిష్కరణకు దిమ్మెను ఏర్పాటు చేశారు. చౌదర్‌పల్లికి చెందిన కావలి సాయిలమ్మ బుధవారం మన్యంకొండ వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్తూ బీఆర్ఎస్ జెండా దిమ్మెను చూసి ఆగారు. దిమ్మెకు అగరొత్తులు వెలిగించి పూజ చేయడాన్ని యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్‌చేశారు. 'కాంగ్రెసోళ్లు నొచ్చుకున్నా.. ఎవరేమి అనుకున్నా కేసీఆర్ దేవుడు.' అని సాయిలమ్మ అంటున్న వీడియో చక్కర్లు కొడుతోంది.


జేపీ దర్గాలో ప్రార్థన చేస్తున్న విశ్వక్సేన్

జేపీ దర్గాను దర్శించుకున్న నటుడు విశ్వక్సేన్

కొత్తూర్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధి ఇన్ముల్‌నర్వలో గల ప్రముఖ హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గాను సినీ నటుడు విశ్వక్సేన్ బుధవారం దర్శించి ప్రార్థనలు చేశారు. నటుడు తన కుటుంబీకులతో చాదర్‌ను తలపైపెట్టుకుని దర్గాకు వచ్చారు. ముజావర్లు వారికి తలపాగా చుట్టి స్వాగతం పలికారు. అనంతరం విశ్వక్సేన్ దర్గాలో ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా హీరో మాట్లాడుతూ.. జేపీ దర్గా అంటే తనకు ఎంతో ఇష్టమని, చిన్నప్పటి నుంచే దర్గాకు వచ్చేవాడినన్నారు. తాను నటించిన లైలా సినిమా ఈ నెల 14న రిలీజ్ అవుతుందని, ఈ చిత్రం గ్రాండ్ సక్సెస్ కావాలని దర్గాలో బాబాకు మొక్కుకున్నానని తెలిపారు. అంతకు ముందు విశ్వక్సేన్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అతడిని చూసేందుకు భారీగా తరలివచ్చారు.


వర్షితను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ ఇషత్, పీడీ హైమవతి తదితరులు

గురుకుల క్రీడాకారిణికి గోల్డ్ మెడల్

శామీర్‌పేట, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): శామీర్‌పేటలోని ప్రభుత్వ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీకి చెందిన క్రీడాకారిణి సల్వారి వర్షిత(20) సీనియర్ స్టేట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించింది. వర్షిత ఇక్కడి జగద్గిరిగుట్ట గురుకులంలో బీకాం ఫైనలియర్ చదువుతోంది. ఆమె స్వస్థలం సికింద్రాబాద్. లాలాపేటలోని స్పోర్ట్స్ స్టేడియంలో మంగళవారం సీనియర్స్ స్టేట్ బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ కాలేజీల నుంచి 40 మంది క్రీడా కారిణులు వివిధ కేటగిరీల్లో పాల్గొన్నారు. వర్షిత 54-57కిలోల వెయిట్ క్యాటగిరీలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. తెలంగాణ స్టేట్ బాక్సింగ్ ఫెడరేషన్ అసోసియేషన్ ఆమెకు గోల్డ్‌మెడల్ ప్రదానం చేసింది. వర్షిత నేషనల్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైంది. జాతీయ స్థాయి పోటీలు ఫిబ్రవరి 22 నుంచి 28వ తేదీ వరకు ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో జరుగుతాయి. కాగా వర్షితను లేడీ కాలేజీ ప్రిన్సిపాల్ ఇషత్, ఫిజికల్ డైరెక్టర్ హైమవతి, వైస్ ప్రిన్సిపాల్ చేతన, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి, హౌస్ మాస్టర్ అనుపమ, లెక్చరర్లు ఘనంగా సన్మానించారు.

ఆంగ్లం శిక్షణ తరగతులకు ఎంపిక అభినందనీయం

మహేశ్వరం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సలహాతో సీఈఎల్‌టీ నిర్వహించిన ఆంగ్ల భాష శిక్షణ తరగతులకు మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికై శిక్షణను పూర్తి చేసుకోవడం ఎంతో అభినందనీయమని ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేష్ అన్నారు. రాష్ట్రస్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థుల కోసం ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన ఆంగ్ల భాష శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మహేశ్వరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ శిక్షణతో విద్యార్థులు ఇంగ్లీష్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ మరింత మెరుగుపడుతుందన్నారు. విద్యార్థులకు శిక్షణ అందించిన ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

షాద్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పార్టీలకు అతీతంగా అర్హత కల్గిన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందిస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ సమావేశ హాలులో బుధవారం 168 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద మంజూరైన రూ.కోటీ 68లక్షల 19వేల 488 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో తన మన బేధాభిప్రాయాలు లేకుండా అర్హత కల్గిన వారిని ఎంపిక చేయడానికి ప్రతీఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఉద్యోగులు సైతం నిష్పక్షపాతంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అర్హత కల్గిన మిగిలిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, తహసీల్దార్ పార్థసారథి, డీటీ ఆనంద్‌సింగ్, ఎంపీడీవో బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మా ఎమ్మెల్యే బోలా శంకరుడు

విద్యార్థి దశ నుంచి ప్రజా క్షేత్రంలో ఉంటూ పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఎమ్మెల్యేగా ఎదిగిన బోలా శంకరుడు మా వీర్లపల్లి శంకర్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగిళ్ల గోపాల్‌గుప్త అన్నారు. దాతల సహకారంలో ఎమ్మెల్యే నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి నాగిళ్ల గోపాల్‌గుప్త రూ.లక్ష చెక్కును, డాక్యుమెంట్ రైటర్ వాహబ్‌ఖాన్ రూ.లక్ష విరాళంగా అందజేశారు. పాత భవనం మరమ్మతుల కోసం మరో రూ.లక్ష ఇస్తానని గోపాల్‌గుప్త ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనుస్సుతో సమాజానికి సేవ చేయాలన్న సంకల్పంతో చేపట్టే ప్రతీ పని విజయవంతమవుతుందని అన్నారు. ఎమ్మెల్యే తలపెట్టిన కళాశాల భవనం నిర్మాణం కోసం స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దాతలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంకళ్ళ చెన్నయ్య, అగ్గనూరి బస్వం, జితేందర్‌రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీఈఈయూ ఆవిర్భావ వేడుకలు


ఆమనగల్లు : జెండా ఆవిష్కరణలో నాయకులు

కందుకూరు/ఆమనగల్లు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ 75 వసంతాల వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఆ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డివిజన్ స్థాయి విద్యుత్ కేంద్రంలో ఆ సంఘం జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ కార్మికుల సమస్యల పాలకులు నిరంతరం కృషి చేయాలని, నేటి సమాజంలో ప్రతీ ఒక్కరికి విద్యుత్ ఎంతో అవసరమని, కానీ సరఫరా చేసే వారి సమస్యల పట్ల పాలకులు ఎందుకు వివక్ష చూసుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్, డివిజన్ స్థాయి నాయకులు శ్రవణ్‌కుమార్, రామనాథం, ప్రభుదాస్, వాహిద్, నర్సింహ, వస్యనాయక్, చంద్రశేఖర్, శ్రీను లైన్‌మెన్ శేఖరాచారి, తదితరులున్నారు. ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో 1104 యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆమనగల్లు విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించారు. డివిజన్ అధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు అశోక్, శ్రీను, భానుప్రకాశ్, ప్రభుదాస్, దేవిలాల్, వెంకటయ్య, మోజాం, వెంకటేశ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.


కందుకూరు : జెండా ఎగురవేసిన నాయకులు

'స్థానిక' ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలి

కందుకూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలని మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ నేతృత్వంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఈ ప్రాంత అబివృద్ధికి నిరంతరం కృషిచేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

కేశంపేట, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): గ్రామీణ యువత క్రికెట్‌తో పాటు ఇతర క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నిర్ధవెల్లిలో ఆకుల రుక్మమ్మ, శ్రీరాములు జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం ఫైనల్ మ్యాచ్ కేశంపేట, బొదునంపల్లి టీమ్‌ల మధ్య నిర్వహించారు. కేశంపేట జట్టు విన్నర్‌గా, బొదునంపల్లి రన్నర్‌గా నిలిచింది. సాయంత్రం నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు వేడకలకు ఎమ్మెల్సీ హాజరై షీల్డులు అందించారు. మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, బీఆర్‌ఎస్ నాయకులు మల్లయ్య, తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, రాంచందర్, భూపాల్‌రెడ్డి, ఆకుల వెంకటేష్, మహేష్, భరత్, శివ, రామాంజన్‌రెడ్డి తదితరులున్నారు.


కేశంపేట టీమ్‌కు షీల్డ్ అందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

24 నుంచి షాబాద్‌లో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

షాబాద్ : దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఈనెల 24 నుంచి నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పీఆర్‌ఆర్ మినీస్టేడియంలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతీయేటా తమ తండ్రి దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈయేడాది స్థానిక క్రీడాకారులకు ఎక్కువ అవకాశం కల్పించేందుకుగాను చేవెళ్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి ఒక్కో మండలం నుంచి నాలుగు టీమ్‌ల చొప్పున ఎంపిక చేస్తున్నామని, షాబాద్ మండలానికి ఎక్కువ అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. క్రీడల్లో క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకొని రావాలన్నారు. డ్రెస్ కోడ్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. క్రికెట్‌లో మొదటి బహుమతి రూ. 2లక్షలు, ద్వితీయ బహుమతి రూ.లక్ష, వాలీబాల్ మొదటి బహుమతి రూ.30 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 21లోపు క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని.. వివరాలకు 9849711579, 9949086569 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఎలాంటి ఎంట్రీఫీజు లేదని, క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ ఏఎంసీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ముక్రంఖాన్, ఇమ్రాన్, మయూర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అవినాష్‌రెడ్డి

క్రైం కార్నర్

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

మహేశ్వరం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూలేని సమయంలో ఓ యువకుడు ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతిచెందిన ఘటన మహేశ్వరం పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుసూదన్ కథనం మేరకు.. తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన శ్రీను దంపతులు కొంతకాలంగా మహేశ్వరం గేటు సమీపంలోని ఓ వ్యవసాయయ క్షేత్రం వద్ద వాచ్‌మ్యాన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. శ్రీను కుమారుడు రామకృష్ణ(19) గ్రామం నుంచి మంగళవారం తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. పని నిమిత్తం రామకృష్ణ తల్లిదండ్రులు బుధవారం ఉదయం బయటకు వెళ్లారు. అనంతరం రామకృష్ణ ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతిచెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొన్న పోలీసులు రామకృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అతడి చావుకి గల కారణాలు తెలియరాలేదు.

బైక్‌ను ఢీకొట్టి.. పల్టీకొట్టిన కారు

- ఇద్దరికి తీవ్ర గాయాలు.. త్రుటిలో తప్పిన ముప్పు

కందుకూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): అతివేగంగా వెళుతున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో పాటు డివైడర్‌ను ఢీకొని పక్కనున్న బ్రిడ్జి(ఆర్వోబీ)పైకి దూసుకెళ్లి పల్టీలు కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనదారుడితో పాటు కారులో ఉన్న వ్యక్తికి తీవ్రగాయాలు కాగా.. పెనుప్రమాదం తప్పింది. ఈ సంఘటన బుధవారం ఉదయం (తెల్లవారుజామున) మండలంలోని ఫార్మా రోడ్డుపై కందుకూరు సోమదేవుని చెరువు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. ఇబ్రహీంపట్నం మండలం పటేల్‌గూడకు చెందిన రాజేశ్‌గౌడ్ బుధవారం ఎన్టీఆర్‌తండా సమీపంలో ఓ పాల రైతు వద్ద పాలను సేకరించి నగరంవైపు తీసుకెళ్తున్నాడు. ఈక్రమంలో రాజేష్‌గౌడ్ కారు కందుకూరు సోమదేవుని చెరువు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో పాటు డివైడర్‌ను ఢీకొని పక్కనే ఉన్న అన్నోజిగూడకు వెళ్లే రోడ్డు(ఆర్వోబీ) బ్రిడ్జిపై పల్టీలు కొట్టింది. దాంతో బైక్‌పై ఉన్న యాచారం మండలం కుర్మిద్ద తండాకు చెందిన ఆర్టీసీ కండక్టర్ ప్రవీణ్‌నాయక్‌తో పాటు కారులో ఉన్న రాజేష్‌గౌడ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కందుకూరు పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

హనుమాన్ ఆలయంలో చోరీ

కొత్తూర్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): కొత్తూర్ పారిశ్రామికవాడ వద్ద గల హనుమాన్ ఆలయంలోని హుండీని మంగళవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు పగులగొట్టి అందులో ఉన్న నగదును దోచుకొనిపోయారు. గుర్తు తెలియని దొంగలు దేవాలయంలో లోపలికి ప్రవేశించి అక్కడ ఉన్న హుండీని బద్దలు కొట్టి, నగదును దోచుకుని పరారయ్యారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హనుమాన్ దేవాలయంలో హుండీ బద్దలు కొట్టి నగదు దోచుకుని పోయిన దొంగలను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని బజరంగ్‌దళ్ మండల సంయోజక్ శివకుమార్‌చారి ఆందోళన చేపట్టారు. హిందువుల దేవాలయాల్లో చోరీలు అధికమైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌గౌడ్, నరేష్‌చారి, మురళీగౌడ్, సందీప్‌సింగ్, రాంజీకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్తవేస్తే చర్యలు : మున్సిపల్ కమిషనర్

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): రోడ్లపై చెత్తవేస్తే చర్యలు తప్పవని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ హెచ్చరించారు. మున్సిపల్ కేంద్రంలో మహేశ్వరి ధమా కా సేల్ దుకాణం ఎదుట యాజమాన్యం చెత్త వేయడంతో కమిషనర్ బుధవారం రూ. 5వేల జరిమానా విధించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తబండ్లలోనే వేయాలని సూచించారు. తడి, పొడిచెత్తను వేరుచేసి బండ్లలో వేయాలన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రాల ఏర్పాటు

ఆమనగల్లు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రతీయేటా అంబలి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కోటేశ్వర్‌రావు తెలిపారు. కడ్తాల బస్టాండ్ ఆవరణలో లయన్స్ డాక్టర్ వి.దామోదర్ రెడ్డి, అశోక్‌రెడ్డిల సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాగి జావా అంబలి కేంద్రాన్ని బుధవారం లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ అధ్యక్షుడు చెన్నకిషన్ రెడ్డి, క్లబ్ సభ్యులతో కలిసి కోటేశ్వర్‌రావు ప్రారంభించారు.

మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కేశంపేట, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సంగెం శివారులో అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ మాజీ వార్డు సభ్యుడు షకీల్ బుధవారం తహసీల్దార్ అజాంఅలీకి ఫిర్యాదు చేశారు. గ్రామ శివారులోని సర్వేనెంబర్ 220/10/2లో లావణి పట్టా భూమి ఉందని, సదరు భూమిలో కొందరు తమకు చెందిన భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నరని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్యాభివృద్ధికి నిరంతర కృషి

చౌదరిగూడ, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, విద్యాభివృద్ధికి నిరంతర కృషి చేయనున్నట్లు కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ తెలిపారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలోని జీయూపీఎస్‌లో విద్యా వలంటీర్‌గా పనిచేస్తున్న సోనీకి సొంతంగా రూ.27వేలు అందజేశారు. హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, టీచర్ పరమేశ్వరి, పీఎసీఎస్ డైరెక్టర్ జగదీశ్వర్, గ్రామస్థులు నవీన్, రమేష్, రాజుగౌడ్‌లు ఉన్నారు.

అభివృద్ధికి పెద్దపీట

కడ్తాల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కడ్తాల మండలం చరికొండ గ్రామంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.10లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు, అంతర్గత మురుగు కాల్వ, ఈజీఎస్ నిధులు రూ.2లక్షలతో చేపట్టే పాఠశాలలో మరుగు దొడ్లు, మూత్రశాలల నిర్మాణానికి బుధవారం మాజీ ఎంపీటీసీ పాలకుర్ల రాములు, మాజీ సర్పంచ్ గౌని లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకుడు భీష్మాచారి లు భూమి పూజ చేశారు. నాయకులు వెంకటయ్య, భీష్మాచారి, రౌతు వెంకటయ్య, సత్యం, మహేందర్, లక్ష్మయ్య, జంగయ్య, నర్సింహ్మ, రాములు, అంజయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.

నేడు 'స్థానిక' ఎన్నికలపై మండల స్థాయి సమావేశం

కందుకూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై నేడు(గురువారం) అన్ని పార్టీల నేతలతో కందుకూరులో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సరిత కోరారు. ఈమేరకు ఉదయం 11గంటలకు సమావేశం ఉంటుందని తెలిపారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు


యాచారం : వేంకటేశ్వరస్వామి రథోత్సవంలో భక్తులు

కడ్తాల్ ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ప్రముఖ ఉపాసకులు జ్ఞాన ప్రసూనాంబ ఆధ్వర్యంలో విష్ణు సహస్ర పారాయణం, లలిత సహస్ర పారాయణం, ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన, హోమం నిర్వహించారు. కుంకుమార్చనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలను మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి సత్కరించి కుంకుభరిణలు అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా రుద్రహోమం

తలకొండపల్లి : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చెన్నారం సమీపంలోని మల్లప్ప గుట్టపై గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారం రుద్రహోమం నిర్వహించారు. మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని నిర్వహించిన హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మాకం పాండయ్య ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతులు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రుద్ర హోమం, ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఏమిరెడ్డి శేఖర్‌రెడ్డి సుమతి, జగత్‌రెడ్డి సుగుణ, దామోదర్‌రెడ్డి సులోచన దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు విశ్వేశ్వర్ హోమం నిర్వహించారు.

కనుల పండువగా జ్యోతిర్లింగ పడిపూజ

చౌదరిగూడ : కొందుర్గు మండల కేంద్రంలో బుధవారం చెక్కలోనిగూడకు చెందిన గండేటి వేణుగోపాల్ స్వగృహంలో గురుస్వాములు ఈసరి సత్యనారాయణ, భూపాలచారిల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ వైభవంగా నిర్వహించారు. గణపతిపూజ, రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, స్వాములు యాదయ్య, అంజి, లింగం, బుగ్గయ్య, వెంకట్‌రెడ్డి, యాదగిరి, చెన్నయ్య, హరీష్, ఆంజనేయులు, శివస్వాములు పాల్గొన్నారు.


కడ్తాల్ : పూజల్లో జ్ఞాన ప్రసూనాంభ, భక్తులు

వేంకటేశ్వరుడి రథోత్సవం

యాచారం : మండలంలోని తక్కళ్లపల్లి గుట్టపై వెలసిన వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం బుధవారం కనుల విందుగా నిర్వహించారు. యాచారంతో పాటు కందుకూరు, ఇబ్రహీంపట్నం, మంచాల, నల్గొండ జిల్లా కడ్తాల్, మర్రిగూడ, చింతపల్లి మండలాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి కల్యాణం నిర్వహించారు. హోమాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

రేపటి నుంచి రామలింగేశ్వరుడి వార్షికోత్సవాలు

ఆమనగల్లు : అయ్యప్పకొండ వద్దగల శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం తృతీయ వార్షికోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 14 నుంచి 16వరకు కొనసాగే ఉత్సవాలకు ఆలయ నిర్వాహకుడు రేగట్టి శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో మూడు రోజుల ఉత్సవాలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో ఉత్సవాల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కల్యాణం, ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను శివస్వాములతో కలిసి శ్రీనివాస్ ఆవిష్కరించారు.

పులిందర్ వాగు కబ్జాకు యత్నం!

- మట్టిపోసి పూడ్చుతున్న రియల్టర్


వాగు బఫర్‌జోన్‌లో మట్టి పోసిన రియల్టర్

ఆదిభట్ల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో కుంటలు, కాలువలు యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టడం లేదని మున్సిపల్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ పటేల్‌గూడ మీదుగా ప్రవహిస్తున్న పులిందర్ వాగు ఆక్రమణకు గురవుతోందని స్థానికులు ఆరు నెలల క్రితం ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకూ చర్యలు తీసుకోలేదు. రెవెన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో బొంగ్లూర్-ఎంపీ పటేల్‌గూడ మధ్యలో ప్రవహిస్తున్న పులిందర్ వాగు దాదాపుగా 500 మీటర్ల మేరకు ఆక్రమణకు గురయింది. ఎంపీ పటేల్‌గూడ సమీపంలో ఓ రియల్టర్ ఏకంగా వాగులో మట్టిపోసి కాలువ, బఫర్‌జోన్‌ను ఆక్రమిస్తున్నాడు. దాంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ అధికారులు పరిశీలించగా.. కాలువతో పాటు బఫర్ జోన్ ఆక్రమణకు గురైందని తేల్చారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ హరితను వివరణ కోరగా పులిందర్ వాగులో మట్టిపోసింది నిజమేనని తేలిందని.. ఒకటి, రెండు రోజుల్లో మట్టిని తొలగించి రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సహకారంతో వాగు వద్ద హద్దురాళ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. చెరువులు, కాలువలను కబ్జాచేస్తే చర్యలు తప్పవని ఏఈ హెచ్చరించారు.

ఘనంగా బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు

తలకొండపల్లి, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు, పీసీసీ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులతో కలిసి ప్రభాకర్ రెడ్డి కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. మోహన్ రెడ్డి, మల్లేశ్, నర్సింహ, యాదగిరి, గణేశ్, రవీందర్, తదితరులున్నారు. బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లురవి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్‌పర్సన్ గీతనర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లీ రాములు, మండలాధ్యక్షులు బీచ్యనాయక్, జగన్, మానయ్య, జనద్మిన శుభాకాంక్షలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కేశంపేట, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): కేశంపేట మండల కేంద్రానికి చెందిన బింగి చెన్నయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దహన సంస్కారాలకు కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి రూ.5వేలు, సీనియర్ జర్నలిస్ట్ రమణగౌడ్ రూ.5వేలు, తలసాని పవన్ కుమార్ రెడ్డి రూ.3వేల ఆర్థిక సాయం అందించారు. ఈమేరకు వారి ప్రతినిధులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి నగదును అందించారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి పాండు గౌడ్, ఎడ్మ హరికిషన్ రెడ్డి, జంగయ్య, అంజనేయులు, యాదయ్య, జాన్, రవికుమార్, బంగారయ్య, ప్రశాంత్, పెంటయ్య, కృష్ణయ్య, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌వి కుట్ర రాజకీయాలు


మాడ్గులలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎంపీ రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపర్చి రాజకీయంగా ఉనికి చాటుకునేందుకు బీఆర్‌ఎస్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. మండలంలోని అందుగుల, ఇర్విన్, మాడ్గుల, కొల్కులపల్లి గ్రామాల్లో రూ.11.20కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి ఎంపీ శంకుస్థాపనలు చేశారు. అందుగులలో అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం.. గ్రామస్తులు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ఎమ్మెల్యేను నిలదీశారు. కారుకు అడ్డంగా నిలబడి నిలదీశారు. దాంతో ఆయన ప్రజలకు సమాదానం చెప్పలేక అక్కడిని నుంచి వెళ్లిపోయారు. కాగా, సుద్దపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు ఎంపీ రవి, ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. పీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, నాయకులు సూదిని మనోహర్‌రెడ్డి, సూదిని పద్మారెడ్డి, బీసీ రాష్ట్ర నాయకులు జెల్ల రమేష్ గౌడ్, సూదిని శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సూదిని శరత్‌రెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్ జగన్, కాట్ల యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

కందుకూరు : ఆపదలో ఉన్న స్నేహితురాలికి రూ.50వేల సాయం అందించి శభాష్ అనిపించుకున్నారు. నేదునూరు ఉన్నత పాఠశాలలో 2009-2010 టెన్త్ విద్యార్థులలో ఒకరైన రాధిక ఇటీవల భవనంపై నుంచి కింద పడగా తలకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు రూ.50వేలు పోగుచేసి వైద్య పరీక్షల నిమిత్తం రాధికకు అందించారు.

షాద్‌నగర్ రూరల్ : గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుద్య కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహరెడ్డి డిమాండ్ చేశారు. ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన తుప్పరి రాములు అనే కార్మికుడు 6 నెలల కింద విద్యుత్ స్తంభానికి వీధి దీపాలు పెట్టే క్రమంలో జారి కింద పడ్డాడు. దాంతో అతడి వెన్నెముక విరిగింది. మంచానికే పరిమితమైన అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. వెలిజర్లకు వెళ్లిన నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య తదితరులున్నారు.

కడ్తాల్ : పేదలకు అండగా జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన తులసీదాస్ మృతి చెందాడు. మృతదేహాన్ని దశరథ్ నాయక్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ట్రస్ట్ ద్వారా రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కడ్తాల మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి రూ.5 వేలు, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.5 వేలు అందజేశారు. ముద్విన్‌కు చెందిన వరికుప్పల నర్సమ్మ కుటుంబాన్ని దశరథ్ నాయక్ పరామర్శించి రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు.

యాచారం : మండలంలోని గున్‌గల్ సమీపంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మేడిపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం బీఎన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జి.ప్రవీణ్‌కుమార్ రెడ్డిలు ఆసుపత్రిలో పరామర్శించారు. తామంతా అండగా ఉంటామని ఓదార్చారు. ఈ సందర్భంగా వైద్యులను కలసి ఆయనకు మెరుగైన వైద్యమందించాలని కోరారు.

సీఎం రేవంత్‌ను కలిసిన చేవెళ్ల నాయకులు


సీఎంతో చేవెళ్ల నాయకులు, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి

చేవెళ్ల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిని చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు కలిశారు. బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డిల ఆధ్వర్యంలో నగరంలో సీఎంను కలిశారు. భీంభరత్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన న్యాయం చేయాలని సీఎంకు విన్నవించామన్నారు. పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు పదవులతో గౌరవించి, శ్రమకు తగిన గుర్తింపు కల్పించాలని సీఎంను కోరినట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల్లో అర్హులకు స్థానం కల్పించాలని కోరినట్లు చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గం సమస్యలను ముఖ్యమంత్రికి వివరించగా.. త్వరలో చర్చించి పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు భీంభరత్ చెప్పారు. చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు బర్ల యాదయ్య, శ్రీనాథ్‌గౌడ్, మధుసూదన్‌గుప్తా, మద్దెల శ్రీనివాస్, కొండల్‌యాదవ్, సుభాష్, బద్దం కృష్ణరెడ్డి, శ్రీనివాస్, పెంటారెడ్డి, నాయకులు తదితరులు సీఎంను కలిసినవారిలో ఉన్నారు. అదేవిధంగా మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి సీఎంను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుత రాజకీయాలపై సీఎంతో చర్చించినట్లు రంజిత్‌రెడ్డి సమాచారం.

మంత్రి జూపల్లిని కలిసిన కృష్ణానాయక్



ఆమనగల్లు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమనగల్లు పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్ కలిశారు. మంత్రిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.